ఒకే విధానంలో పింఛన్ అందించాలి

చిక్కడపల్లి,జనవరి 29 : దేశంలోని దివ్యాంగులకు అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా రూ. 10వేల పింఛన్ ఇవ్వాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ డెఫ్(డీఎస్‌డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్రంలోని దివ్యాంగులకు సైతం రూ. 10వేల పెన్షన్ ఇవ్వాలని బుధవారం ఆయన దివ్యాంగులు జాతీయ కార్యాలయంలో సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ.. చట్ట సభల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు

బొల్లారం, జనవరి 29: ఎమ్మార్పీ ఏస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్రం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం హర్షణీయమని కంటోన్మెంట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎల్ ఆనంద్ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి మందకృష్ణను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. గత 30 ఏండ్లుగా బడుగు, బలహీన వర్గాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో సునీల్‌మాదిగ, సాయికుమార్, ముక్క కిశోర్, రోషన్ పాల్గొన్నారు.

‘కల్యాణలక్ష్మి’ ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దే..

● సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ జనవరి 29: పేదింటి ఆడపడుచుల పెండ్లికి రాష్ట్రంలో మొదటిసారిగా ఆర్థిక సహాయం అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో అమీర్‌పేట్, బేగంపేట్ డివిజన్లకు చెందిన 30 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి చేయాలంటే ఆర్థికంగా ఎంతో భారంగా మారిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా లక్షా నూట పదహారు రూపాయలను ఆర్థిక సహాయంగా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ సర్కారు సైతం అర్హులకు పథకాన్ని అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ, గోపీలాల్ చౌహాన్, అఖిల్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత డేటా ఇంజినీరింగ్ కోర్సులు

ఖైరతాబాద్, జనవరి 29 : నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి సేవా సంస్థ డేటా ఇంజినీరింగ్ కోర్సులో ఉచిత శిక్షణ అందిస్తోంది. అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్‌క్యూఎల్, పవర్ ఇన్, సాఫ్ట్ స్కిల్స్‌లలో ఔత్సాహిక అభ్యర్థులకు శిక్షణ ఇస్తారు. 2021–24 మధ్య బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ పూర్తి చేసిన వారు అర్హులు. అర్హత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని, మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్లేస్‌మెంట్‌ను సైతం కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు 9052372023 నంబర్‌లో కాల్ చేయవచ్చని, తమ దరఖాస్తులను www.sethu.ai వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని కోరారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ

చిక్కడపల్లి,జనవరి 29 : ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువ నాయకుడు ముఠా జయసింహాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేశ్, కోశాధికారి తొడుపునూరి రవీందర్, మాజీ అధ్యక్షుడు సింగారపు రమేశ్‌గుప్తా, కేవీ ప్రసాద్ రావు, భిక్షపతి, మామిళ్ల శ్రీనివాస్, బాల కృష్ణ, ఎన్. రాము, సురేంద్రగుప్తా, బీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్ గడ్డమీది శ్రీనివాస్, పున్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

బీజేవైఎం గాంధీనగర్ డివిజన్ నాయకుడు దోనేటి సత్యం ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వైద్య చికిత్స అనంతరం గాంధీ నగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ బుధవారం దోనేటి సత్యంను పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కులగణనతోనే సమస్యలు పరిష్కారం

కాచిగూడ, జనవరి 29 : దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించినప్పుడే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయని, బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో కేంద్రం విఫలమైందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి అన్నారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల హక్కులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందని, కేంద్రంపై బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు దేశవ్యాప్తంగా చేయాలని ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

రక్షణ శాఖ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

రక్షణ శాఖ భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

బొల్లారం,జనవరి 29: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రక్షణశాఖ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను ఆ శాఖ అధికారులు, కంటోన్మెంట్ అధికారులు బుధవారం కూల్చివేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రక్షణ, మంత్రిత్వశాఖ బీ3 కేటగిరీకి చెందిన 190వ బంగ్లాలో కొన్నేండ్ల క్రితం వెలిసిన అక్రమ నిర్మాణాలను డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు,బోర్డు ఇంజినీర్లు సంయుక్తంగా నేలమట్టం చేశారు. 190వ బంగ్లాలో వెలిసిన అక్రమ నిర్మాణాల విషయంలో కోర్టు తీర్పు నేపథ్యంలో ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. ఇదే తరహాలో కంటోన్మెంట్ ఏరియాలోని రక్షణశాఖ భూముల్లో వెలిసిన మరికొన్ని బంగ్లాలను సైతం త్వరలోనే కూల్చివేస్తామని వారు పేర్కొన్నారు.

కంటోన్మెంట్ ఏరియాలో రక్షణ శాఖకు సంబంధించిన భూములను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని. వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడెకరాలు విస్తీర్ణంలో ఉన్న రాజీవ్‌గాంధీ ఏవియేషన్ అకాడమీతో పాటు వ్యాపారం కోసం వాడుకుంటున్న రక్షణశాఖ భూములను అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

‘ప్రైవేట్ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి’

హిమాయత్‌నగర్: రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలను ఆదుకోవాలని బంజారాహిల్స్‌లోని తన నివాసంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బుధవారం ట్రస్మా ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ట్రస్మా ఫౌండర్ కందాల పాపిరెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలోని సమస్యలను పరిష్కరించి,కార్పొరేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలని కోరారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, బసవరాజ్, జయరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళా అధ్యాపకుల మధ్య వివాదం

ఒకరిపై మరొకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

బేగంపేట్, జనవరి 29: ఇద్దరి అధ్యాపకుల మధ్య జరుగుతున్న వివాదం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా.. వివాదం కాస్త ముదిరి రచ్చకెక్కింది. ఇరువురు ఒకరిపై మరొకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ ఘటన బుధవారం బేగంపేట్ మహర్షి కళాశాలలో చోటుచేసుకున్నది. మహర్షి కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా రజిని కొనసాగుతున్నారు. ఇదే కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా నాగేంద్రమాల పని చేస్తున్నారు. వీరిద్దరి మధ్య కొంత కాలంగా పోస్టుల విషయంలో వివాదం జరుగుతున్నట్టు తెలిసింది. ప్రిన్సిపాల్ రజిని, క్లర్క్ స్వామి తనను వేధించడంతోపాటు అసభ్యకరంగా వీడియోలు తీశారంటూ బుధవారం కళాశాల ప్రాంగణంలో ఇంగ్లిష్ లెక్చరర్ నాగేంద్రమాల కొంతమంది విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. అంతే కాకుండా ఈ విషయంపై బేగంపేట్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. తన కార్యాలయం ముందు వెకిలి చేష్టలు చేస్తుండటంతో రుజువు కోసం వీడియో తీశానని, దీంతో తన ఫోన్ లాక్కొని పగులగొట్టారని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రజిని పోలీసులు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన ప్రకారం.. వీరి ఇద్దరి మధ్య పోస్టుల విషయంలో కొంత కాలంగా వివాదం కోర్టులో నడుస్తున్నది. ఇరువురి ఫిర్యాదులను పరిశీలించి విచారణ చేపడుతామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

కవాడిగూడ, జనవరి 29 : లోయర్‌ట్యాంక్‌బండ్ హుస్సేన్‌సాగర్ కట్టను ఆనుకొని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికుడు లోక్‌నాథ్ డిమాండ్ చేశారు. లోయర్‌ట్యాంక్‌బండ్ వద్ద బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆక్రమణలపై జనవరి 22న జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. హుస్సేన్‌సాగర్ కట్టను ఆక్రమించి అక్రమంగా వ్యాపారాలు చేస్తుండటంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ప్రధాన రోడ్లపైనే కార్లు, ద్విచక్రవాహనాలు మరమ్మతులు చేస్తున్నారని, దాంతో లోయర్‌ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ దేవాలయం నుంచి ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

జీహెచ్‌ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేటి నుంచి పీపుల్స్ ప్లాజాలో హార్టికల్చర్ మేళా

కాచిగూడ, జనవరి 29: అగ్రికల్చర్, హార్టికల్చర్ ఉత్పత్తులతో 17వ ‘గ్రాండ్ నర్సరీ మేళా’ పేరుతో ఆలిండియా హార్టికల్చర్ మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఖలీద్ అహ్మద్ తెలిపారు. బుధవారం కాచిగూడలో ఆయన వివరాలు వెల్లడించారు. గురువారం నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ లాంటి నూతన పద్ధతులతో మేళా నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా మేళాను ప్రారంభిస్తారని తెలిపారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జైద్‌అహ్మద్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఏసీపీ

బేగంపేట్ జనవరి 29: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజ్ అన్నారు. బుధవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ సుభాష్‌రోడ్డులోని నాగెల్లి దుర్గయ్య ప్రభుత్వ పాఠశాలలో ఎంఐఎం నాయకులు అశోక్ అధ్వర్యంలో విద్యార్థులకు ఏసీపీ శంకర్‌రాజు మొక్కలు పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు అశోక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజ్, ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్ తదితరులు

ట్రాఫిక్ రూల్స్‌పై ఎయిర్‌ఫోర్స్ సిబ్బందికి అవగాహన

బొల్లారం,జనవరి 29: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత, రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిలో ఎయిర్‌ఫోర్స్ సిబ్బందికి రోడ్డు భద్రతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడ పవద్దన్నారు. మద్యం సేవించి, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం ఎయిర్‌ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు ‘రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ’ అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు.

సీవరేజ్ సమస్యలు పరిష్కరించండి

బంజారాహిల్స్,జనవరి 29: జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 71లోని నవ నిర్మాణనగర్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న సీవరేజ్ సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ జలమండలి అధికారులను కోరారు. బుధవారం బస్తీలో పర్యటించిన కార్పొరేటర్‌కు స్థానికులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. స్థానికంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు మొత్తం పొంగిపొర్లుతోందని, కాలం చెల్లిన సీవరేజ్ లైన్‌ను మార్చాలని కోరారు. జలమండలి ఉన్నతాధికారులకు కార్పొరేటర్ ఫోన్ చేసి స్థానికుల సమస్యల గురించి వివరించారు. త్వరలో కొత్త లైన్‌ను వేయిస్తామని ఇత ర సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాంబాబుతోపాటు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

డప్పులతో దళిత వాడల్లో ప్రచారం

బన్సీలాల్‌పేట్, జనవరి 29 : ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన ‘వేల గొంతులు-లక్ష డప్పులు’ సభ విజయవంతం చేయాలని ఆ సంఘం హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి బొర్రా భిక్షపతి మాదిగ అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు, బాబుజగ్జీవన్‌రామ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏసూరి మహేశ్ ఆధ్వర్యంలో బుధవారం బోలక్‌పూర్, బోయిగూడ బస్తీల్లో డప్పులతో దళితవాడల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాదిగ మాట్లాడుతూ.. 30 ఏండ్ల పాటు న్యాయపోరాటం చేశామని, వర్గీకరణ సాధించేందుకు మరోసారి ఉద్యమించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు టీవీ నర్సింహారావు, అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్, నాయకులు కేఎం కృష్ణ, ఎస్‌వై గిరి, మహేందర్, అశోక్, వాసు, జనార్దన్, రవీందర్, నాగలక్ష్మి, ప్రభాకర్, శ్రీను,శివ, నవీన్, భీమ్‌రాజ్, విజయ్‌కుమార్, సతీశ్, నరేశ్, మాజీ కార్పొరేటర్ సావిత్రి పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కవాడిగూడ, జనవరి 29 : ఎన్టీఆర్ స్టేడియం పుట్‌పాత్‌పై బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని దోమలగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దోమలగూడ ఎస్ఐ శాంతి తెలిపిన వివరాల ప్రకారం.. దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌టీఆర్ స్టేడియం వద్ద సుమారు 45 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడని సమాచారం అందినట్లు తెలిపారు. ఈ మేరకు క్లూస్‌టీంతో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతిచెందాడని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుడు బిక్షాటన చేసి జీవనం సాగించేవాడని ఆచూకీ తెలిసినవారు దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆమె తెలిపారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయండి

హిమాయత్‌నగర్,జనవరి 29: కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం ఖాయమని తెలం గాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల నరేందర్‌గౌడ్ హెచ్చరించారు.స్థానిక సంస్థలు, గ్రామ పంచాయితీ,మండల,జిల్లా పరిషత్, మున్సిపాలిటీల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బుధవారం హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను సంఘం ప్రతినిధులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ బీసీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్సీ,గ్రాడ్యుయేట్స్,టీచర్ల ఎన్నికల్లో పోటీచేసేందుకు బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి టికెట్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గిరగాని భిక్షపతిగౌడ్, టీబీసీఎస్‌ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరిగౌడ్,రాష్ట్ర కార్యదర్శి సత్యం పాల్గొన్నారు.

లోకో పైలట్ల సమస్యలు పరిష్కరించండి

సమావేశంలో మాట్లాడుతున్న లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు

చిక్కడపల్లి, జనవరి 29 : లోకో పైలట్ల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని పలువురు ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్(ఏఐఎల్‌ఆర్‌ఎస్ఏ) జోనల్ సమావేశం బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సమావేశంలో అసోసియేషన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ టి.హన్మయ్య, సెక్రటరీ జనరల్ కేసీ జేమ్స్, సీఏటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. డియర్‌నెస్ అలవెన్స్(డీఏ)లో 50 శాతం పెరుగుదల తర్వాత పెరిగిన ఇతర అలవెన్సులకు అనుగుణంగా కిలోమీటర్ అలవెన్స్(ఏఎంఏ)ను సవరించాలని అన్నారు. సిబ్బంది శ్రేయస్సు, ప్రజల భద్రత రెండింటినీ నిర్ధారించడానికి రాత్రి విధులను పరిమితం చేయడం తప్పనిసరి అన్నారు. లోకోపైలట్లకు సాధారణ విశ్రాంతి సమయాలతో కలపకుండా 30 గంటల ఆవర్తన విశ్రాంతి(పీఆర్) మంజూరు చేయాలని, లోకో రన్నింగ్ స్టాఫ్ ఖాళీలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బీఎస్‌వీ రాజు, ఎస్‌సీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యకుమార్, ఎస్. కుమార్, ఎస్‌డీ జిలానీపాషా, ఎంటీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని బర్తరఫ్ చేయాలి

హిమాయత్‌నగర్,జనవరి 29: ప్రజాయుద్ధనౌక స్వర్గీయ గద్దర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. శ్రీకాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గద్దర్‌పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సమాజంను అవమానపరిచేలా బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.ఈ కార్య క్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణనేతలు మధు,శివ కుమార్, కల్యాణ్, అనిల్‌కుమార్, హేమంత్‌కుమార్, అరుణ్, భగత్‌సింగ్, వీరేశ్, భాను, సంజయ్, నాగేశ్, శివకుమార్, వంశీ, గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చర్చిలోకి రాకుండా అడ్డుకోవడం అన్యాయం

మీడియాతో మాట్లాడుతున్న పాస్టర్లు శాంసన్, జాన్ సుబ్బారెడ్డి తదితరులు

పాస్టర్లు కేఎం శాంసన్, జాన్ సుబ్బారెడ్డి

ఖైరతాబాద్, జనవరి 29 :హెబ్రోస్ చర్చి వివాదంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని పాస్టర్లు కేఎం శాంసన్, జాన్ సుబ్బారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమను హెబ్రోస్ చర్చిలోకి రాకుండా అడ్డుకోవడం అన్యాయమన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డానియల్, కృపావరంతో కలిసి వారు మాట్లాడుతూ 1969 నుంచి తాము హెబ్రోస్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం హెబ్రోస్‌ను కేవలం అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌గా మాత్రమే చూపుతున్నారని, కాంపౌండ్ గేటు వేసి.. భక్తజనులకు ప్రార్థన చేసుకునే అవకాశం కల్పించకపోవడం అన్యాయమన్నారు. అసలు హెబ్రోస్‌కు సంబంధం లేని కొందరు ప్రభుత్వానికి సంబంధించిన వారమని చెప్పి ఇటీవల హెబ్రోస్ తమదే అని ప్రకటించారన్నారు. సొసైటీ ట్రస్ట్ ఏకమై కార్యక్రమాలు జరుపుకొంటామంటే కూడా అడ్డుపడుతున్నారని, అలాంటి వారిపై ప్ర భుత్వం చర్యలు తీసుకొని తమకు న్యా యం చేయాలని కోరారు. ఈ విషయంలో విచారణ కోసం వీలైతే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని పాస్టర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నేడు లక్ష్మర్‌లో విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బేగంపేట్ జనవరి 29: మరమ్మతుల కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివి ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా అంతరాయం